మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 9 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# మంత్రి ఉత్తమ్ ను కలిసిన ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. సోదరుడు వాకిటి శేషగిరితో కలిసి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే.. నియోజకవర్గ పరిధిలో నీటి పారుదల, పౌర సరఫరాల శాఖకు సంబంధించిన పెండింగ్ విషయాలపై చర్చించారు. సంగంబండ ప్రాజెక్టు పరిధిలో దశాబ్దాల నుంచి పెండింగ్ లో ఉన్న బండరాయి సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సైతం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

# ఆకస్మిక తనిఖీ హాస్టల్‌లోనే రాత్రి బస విద్యార్థులతో కలిసే అనుభవాలు, కీలక సూచనలు

**- విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్**





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలోని ఎంజేపీటిబీసిడబ్ల్యూఆర్ఇఎస్ బోయ్స్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, వసతి సదుపాయాలు, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు పాఠశాల పరిస్థితుల గురించి వివరించగా, ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 564, ఉపాధ్యాయుల సంఖ్య 28 గా ఉందని తెలియజేశారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషిస్తూ వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ స్వయంగా తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించాలని, భోజన నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, హాస్టల్ సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. అంతేకాకుండా, రాత్రి భోజనాన్ని విద్యార్థులతో కలిసి సేవించిన కలెక్టర్ అందించే భోజనం నాణ్యత తక్కువగా ఉందని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రశ్నించి,తక్కువ నాణ్యత కలిగిన ఆహారం అందుతున్నదని తెలుసుకున్నారు. ఈ విషయంలో ఫుడ్ కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకంగా, విద్యార్థులకు అందిస్తున్న హాస్టల్ వసతులు, భోజన నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాత్రి హాస్టల్‌లోనే విద్యార్థులతో కలిసి బస చేయాలని చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి బస చేసి, ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులతో కలిసి బ్రేక్ఫాస్ట్ తాగారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి,తరగతి గదులు, రిజిస్టర్స్, మెనూ, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణ, ప్రయత్నం, తమపై విశ్వాసం ఉండాలని అన్నారు. పాఠశాలలో హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్ లకు శోకాజ్ నోటీసులు జారీ చేసి, ఆహార నాణ్యత పర్యవేక్షణలో జరిగిన లోపాలకు సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులకు తగిన ఆహారం అందించడంలో జాప్యం, నాణ్యత లోపం ఉన్నందుకు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, మెనూకు అనుగుణంగా విద్యార్థులకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరు నమోదును రిజిస్టర్ ను పరిశీలించి, విద్యార్థులు తరచుగా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి తనకు తాను రోల్ మోడల్‌గా నిలిచేలా ప్రయత్నించాలని కలెక్టర్ మార్గదర్శనం చేశారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి,మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు ప్రణాళికాబద్ధంతో పనిచేసి స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నాగర్ కర్నూలు జిల్లాలో మహిళా సంఘాల బలోపేతానికి పనిచేసే గ్రామస్థాయి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, నూతనంగా జిల్లాకు కేటాయించిన సిఆర్పిల ఒకరోజు శిక్షణ తరగతులను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి వచ్చి నాగర్ కర్నూలు జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు నాయకత్వ, పారిశ్రామిక, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు పడేలా కృషి చేయాల్సిన బాధ్యత, కర్తవ్యం గా భావించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం బలోపేతం చేయడానికి నాగర్ కర్నూల్ జిల్లాలోని కేటాయించిన మండలాల్లోని ఆయా గ్రామాలకు వెళ్లి అవగాహన,శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు అనేక వ్యాపారాల నిర్వాహణ కోసం స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందించి వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి సాధించడానికి అనేక రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం మహబూబ్నగర్ వరంగల్ మూడు ఉమ్మడి జిల్లాల నుండి హాజరైన సీఆర్పీలు తమ అభిప్రాయాలును దేశంలోని వివిధ రాష్ట్రాల లో నిర్వహించిన శిక్షణ సేవలను ఈ సందర్భంగా పంచుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని భాష నేర్చుకొని స్వయం సహాయక సంఘాలకు వారి భాషలోనే శిక్షణ అందించడం జరిగిందని కలెక్టర్ కు సిఆర్పిలు వివరించారు. ఈ శిక్షణ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చిన్న ఓబులేసు, డిఆర్డిఏ అదనపు పీడి లక్ష్మీనారాయణ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారు లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూరారం బ్రిడ్జి వద్ద భారీగా ఇసుక డంపింగ్

- కోయిల్ కొండలో ఆగని ఇసుక అక్రమదందా
- పట్టించుకోని పోలీసులు, రెవిన్యూ, మైనింగ్ అధికారులు
- భారత్ బెంజ్, టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణ
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం సూరారం బిడ్జ్ వద్ద అక్రమంగా డంపు చేసిన దాదాపు 30 నుంచి 40 లక్షలాది రూపాయల ఇసుకను కలెక్టర్ విజేయంద్ర బోయి వెంటనే సిజ్ చేయాలని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నేనుసైతం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం రాత్రి కోయిల్ కొండ మండలం సూరారం బిడ్జి వద్ద అక్రమంగా ఇసుక డంపులు ఏర్పాటు చేశారని, వీటి విలువ దాదాపు 30 నుంచి 40 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఇసుకను వెంటనే సిజ్ చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయిని ప్రవీణ్ కోరారు. గత వారం రోజులుగా కోయిల్ కొండ మండలంలో ఇసుక మాఫియా మళ్ళీ అక్రమ రవాణాకు తెరలేపిందన్నారు. కోయిల్ కొండ లోని దాదాపు నాలుగు అనధికారిక రీచుల నుండి ప్రతిరోజు రాత్రి సమయంలో 25 నుంచి 30 బెంజ్ లతో ఇసుక మాఫియా దర్జాగా ఇసుకను అక్రమ రవాణ చేస్తుందన్నారు. అక్రమ ఇసుక రవాణాపై గతంలో తాము పలుమార్లు ఫిర్యాదు చేసిన స్థానిక పోలీసు, రెవిన్యూ అధికారులు స్పందిచడం లేదని ఆయన విమర్శించారు. అంతేకాకుండా కొందరు పోలీసు, రెవిన్యూ అధికారులు ఇసుక మాఫియాతో కుమ్మక్కై ట్రాక్టర్, బెంజ్ లకు మూడు వేల నుంచి 10 వేల రూపాయలు లంచాలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయి వెంటనే స్పందించి సూరారం బిడ్జ్ వద్ద అక్రమంగా డంపు చేసిన దాదాపు 30 నుంచి 40 లక్షలాది రూపాయల ఇసుకను సిజ్ చేయించి, ఇసుక మాఫియాకు సహకరిస్తున్న రెవిన్యూ, పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు.

# చేనేత పొదుపు కోసం దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ విజయంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) కొరకు చేనేత కార్మికులు ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము చేనేత కార్మికులకు నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) పునః ప్రారంభము చేసి నూతన మార్గదర్శకములు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పథకం యొక్క గడువు (24) నెలలుగా నిర్ణయించినట్లు తెలిపారు. చేనేత కార్మికులు, చేనేతకు అనుబంధమైన పనులలో ఉన్న వారు (డైయింగ్/డిజైనింగ్/ వార్ఫింగ్/ వైండింగ్), 18 సం// ల వయస్సు నిండి ఉండవలెనని తెలిపారు. కనీసం 50% వార్షిక ఆదాయం చేనేత వృత్తి ద్వారా పొంది ఉండాలని, చేనేత కార్మికులు మగ్గము యొక్క జియో టాగ్ నెంబర్ను కలిగి ఉండాలని అన్నారు. దరఖాస్తు దారుడు తమ దరఖాస్తుతో ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ కాపీ, RD-I & RD-II దరఖాస్తు ఫారములు మరియు (6) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి లిలిసహాయ సంచాలకులు,చేనేత జౌళి శాఖ, రూం నెంబర్ 222,రెండవ అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయం,మహబూబ్ నగర్‌లిలి నందు సమర్పించాలని ఆయన తెలిపారు. చేనేత కార్మికుడు ఏ జాతీయ బ్యాంకులో తన యొక్క అకౌంట్ ను కలిగియున్నాడో అదే బ్యాంకులోనే చేనేత కార్మికుడు సహాయ సంచాలకుల పేరు మీద ఉమ్మడిగా రెండు అకౌంట్లు అనగా RD-I, RD-II లను తెరవవలెనని, చేనేత కార్మికుని యొక్క వేతనములోని (8%) మొత్తమును చేనేత కార్మికుడు యొక్క RD-I అకౌంట్ లో ప్రతి నెల 15వ తేది లోగా జమచేసినచో ప్రభుత్వం వారు (16%) వాటాను RD-II అకౌంట్ లో జమచేయుటకు ఒప్పందము చేసుకోవాల్సి ఉంటుందని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత: ఏ ఎస్సై ఆంజిలయ్య



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో అప్పిరెడ్డిపల్లికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్ల నుండి రేషన్ బియ్యం సేకరించి సుభాష్ రోడ్ లో రేకుల షెడ్డులో నిల్వ చేస్తుంటే టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 20 బ్యాగ్ లు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డిటి కాలప్ప గారి పంచనామా అనంతరం అనంతయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏ ఎస్సై అంజిలయ్య తెలిపారు. నారాయణపేట జిల్లాలో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరుల అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నులిపురుగుల నివారణకు కృషి చేయాలి..



**కోస్గి మేజర్ న్యూస్:** చిన్నపిల్లలో వచ్చే నులిపురుగుల నివారణకు కృషి చేయాలని గుండుమాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కిష్టమ్మ అన్నారు. శనివారం కోస్గి ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధ్యాయుల తో కలిసి నులి పురుగుల నివారణ అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో వచ్చే నులిపురుగులను నివారించేందుకు అల్బెన్డజోల్ మాత్రలు అందించాలని సూచించారు. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడగలని చిన్న పిల్లలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమము లో ఎంపీడీఓ శ్రీధర్,ఎంఇఓ శంకర్ నాయక్, వైద్య సిబ్బంది మనిమాల, రవికుమార్, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ఐతోల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జెడ్పిహెచ్ఎస్ఐతోల్ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి తమ అనుభూతిని అనుభవాన్ని పంచుకున్నారు. ఈరోజు ఉపాధ్యాయునిగా పాత్ర నిర్వహించినందుకు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సాధక బాధకాలను తెలిసాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా శ్రావణి ఆర్జెడిగా ఆఫ్రిన్ అభినయ్ ఎం ఈ ఓ గా చిన్నారి ఉపాధ్యాయులుగా 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యలో ఉపాధ్యాయ వృత్తి ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న కష్టసుఖాలను గుర్తించి భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలనుఅధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ కుమార్, బ్రహ్మయ్య, రాములు, శైలజ, జానయ్య, కిరణ్ కుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

## జౌకి నగర్ లో పర్యటించిన మున్సిపల్ చైర్పర్సన్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ 25వ వార్డు జౌఖీ నగర్ కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత శనివారం పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై కాలనీవాసుల నుండి వినతి పత్రం అందుకున్న ఆమె తక్షణమే స్పందించి కాలనీకి విచ్చేశారు. జౌకీ నగర్ లో పర్యటించి అడ్డదిడ్డంగా పెరిగిన కంప చెట్లను, మురికి కాలువలను పరిశీలించారు. కొత్త ఇళ్ల నిర్మాణం వల్ల కాలనీలో రోజురోజుకు పెరుగుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రెండు చోట్ల డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలని వారు కోరారు.సమస్యలను విన్న వెంటనే తక్షణమే స్పందించి కాలనీలో పర్యటించిన చైర్పర్సన్ కోనేటి పుష్పలతను కాలనీవాసులు శాలువాలతో సన్మానించారు. తక్షణమే స్పందించి కాలనీకి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్ ఐ ఎం పార్టీ పట్టణ అధ్యక్షులు అజారుద్దీన్ తో పాటు మహమ్మద్ రఫీ, ఉమర్, కుద్దూస్, రియాజ్, సిద్దిక్, అఫ్రోజ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి కేజ్రీవాల్ అవినీతి పాలనకు చరమగీతం పాడి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని అవినీతిరహిత, అభివృద్ధి ప్రభుత్వానికే జై కొట్టిన హస్తినా ప్రజలు. శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లినరేష్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అరవింద్ కిజ్రివాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, బీజేవై మండల అధ్యక్షులు ఆంజనేయులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిర్రా శేఖర్ రెడ్డి, గిరిజన మోర్చా శ్రీను నాయక్, కృష్ణయ్య, శివ శంకర్, నవీన్, పట్నం జంగయ్య, మల్లేష్, కావాలి శ్రీను, తేజ, సతీష్, రామకృష్ణ, టిల్లు,బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎన్టీఆర్ కళాశాలలో భీష్మ ఏకాదశి నిర్వహణ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ మహిళ అటానమస్ కళాశాల లొ భీష్మ ఏకాదశి కార్యక్రమాన్ని సంస్కృత విభాగంఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత విభాగ అధిపతి వాసంతి మాట్లాడుతూ, ఈ విధంగా ఈ విధంగా విద్యార్థులకు భీష్మ ఏకాదశి గురించి వివరిస్తూ మాఘ మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని భీష్మ ఏకాదశి అంటారు. ఈ రోజునే కురుకుల యోధుడు భగవంతుడిలో ఐక్యమైన రోజు. భీష్ముడు పాండవులకు చేసిన మహోపదేశం విష్ణు సహస్రనామం. కురుక్షేత్ర సంగ్రామం పూర్తయిన తర్వాత భీష్మపితామహుడు అంపశయ్యపైనే ఉన్నాడు. నెల రోజులు గడిచాక ఒకనాడు పాండవులతో పాచికాలుడుతు గోపాలుడు హఠాత్తుగా ఆగిపోయాడు. దీనికి కలవరపడిన పాండవులు ఏమైందని శ్రీకృష్ణుడిని ప్రశ్నించారు. మాంధ్యాతి భగవాన్ భీష్మః తపోమే తద్గతం మనః” కురుక్షేత్రంలో అంపశయ్యపై పవళించి ఉన్న భీష్మపితామహుడు నన్ను స్మరించుకుంటున్నాడని ఆ జగన్నాటక సూత్రధారి సమాధానం ఇస్తాడు. అందుకే నా మనసు అక్కడికి వెళ్లిపోయింది, మీరు కూడా నాతో రండని పాండవులకు తెలిపాడు. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు, ధర్మశాస్త్రాలను అవపోశణం పట్టి పూర్తిగా ఆకలింపు చేసుకున్న మహనీయుడు. ఏ ధర్మ సందేహాన్నైనా ప్రామాణికంగా తీర్చగలిగిన ఏకైక మహానుభావుడు దేహం నుంచి నిష్క్రమించే సమయం ఆసన్నమవుతోంది, ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలని తీర్చే వ్యక్తులు ఎవ్వరూ ఉండరు కాబట్టి సూక్ష్మ విషయాలను తెలుసుకోడానికి రండి’ అని భీష్మపితామహుడి చెంతకు విష్ణు సహస్రనామాలను చెప్పాడని తెలిపారు .దిలో భాగంలోని భగవద్గీత కూడా భీష్మనిక పర్వం నుండి గ్రహించబడిందని కళాశాల ప్రిన్సిపల్ వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి ‘రాజేంద్ర ప్రసాద్ ,వైస్ ప్రిన్సిపల్ అనురాధ “సంస్కృత విభాగ్యపతి వాసంతి, సంస్కృత అధ్యాపకులు బి వెంకట్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం అందించిన,ఉమ్మడి జిల్లా ల డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** బాలనగర్ మండలంలోని మోదంపల్లి గ్రామానికి చెందిన గౌరిట లింగమ్మ కూతురు గౌరిట భూమిక వివాహనికి,ఆర్థిక 8000 సాయం అందజేసిన ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుదిని శివానంద్ రెడ్డి,మాజీ సర్పంచ్ గురుపాదం, భరాసా మండల నాయకులు శ్రీధర్ గౌడ్, రాఘవులు, శివ గౌడ్, సత్యనారాయణ, నవీన్ కుమార్, మధు, కుమార్, కృష్ణయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## 42% రిజర్వేన్ కల్పించలని వినతి పత్రం!!”

### - బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీసీ సంఘం నాయకులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తాజాగా చేసిన కులగనలలో బీసీలను తగ్గించి చూపడం కుట్రపూరిత వ్యవహారంగా భావిస్తున్నామని బీసీ బహుజన రాజ్యాధికార సమితి అధ్యక్షుడు మైత్రి యాదయ్య ఆరోపించారు ఈ మేరకు శనివారం రోజు నిరసన కార్యక్రమం నిర్వహించి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత రాజ్యంగం స్ఫూర్తికి విరుద్ధంగా ప్రస్తుత రాజకీయలు జరుగుతున్నాయనీ సాధించుకున్న తెలంగాణ ప్రతేక రాష్ట్రంలో దశాబ్దం పైగా పాలకుల పరిపాలన పరిశీలిస్తే సమైఖ్యాంధ్రలో బిసిలకు జరిగిన అన్యాయమే మళ్లీ ప్రనరావృత మౌతోందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణలో మళ్ళీ సంపన్న వర్గాలే రాజ్యం ఏలుతున్నాయని. బడుగు బలహీన వర్గలను యాచించేస్థాయికి పరిమితం చేశారన్నారు 78 ఏళ్ల స్వతంత్ర భారత భరతావనిలో కూడా ఇదే పరిస్థితి వుందని రాజకియ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా చూస్తు, సంక్షేమ పథకాలను ఎరవేస్తూ కులసంఘాలకు ఎరవేస్తూ ప్రలోభ పెడుతూ రాజ్యాధికారం పొంది బిసిలకు న్యాయపరంగా వాటను రానీయకుండా విధ్యా ఉపాధి రంగాలలో దామాషా వాటా దక్కకుండా కుట్ర రాజకీయాలు చెస్తూ బిసిలను ఇంకా బీదరికంలోనికి నెట్టేస్తున్నరు. ఒక వైపు గ్లోబలైజేషన్ ఇంకో వైపు రాజకీయ కుట్రలతో బిసిలు కులాల కుల వృత్తులను కోల్పోయి ఇతర కులాల జోక్యలు పెరిగి బిసి కుల బందువులు తమ కులక్షత్రులను కోల్పోయి వినోపాదికి దురమవుతున్నారన్నారు. కులవృత్తులు కోల్పోయి లేబర్ గా మారి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నరున్నారు భారత దేశ నాగరికత కులవృత్తులతో జీవన విదానలతో ముడి పడి వుందనీ కులవృత్తులను కాపాడుకనీ బిసిలు సాధికారత పొందాల్సిన తరుణం ఆసన్నమైనదని పేర్కొన్నారు. అందుకు సామాజిక న్యాయం కోసం ఉద్యమానికి” సిద్ధం కావల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కుల సంఘాలు ప్రజాసంఘాలుగా తయారై రాజకీయ పార్టీల ముందు మోకరిల్లే నాయకులు తీన్మార్ మల్లన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తే ఆయనను సమర్థించాల్సింది పోయి,కనీస మద్దతు పలకకుండా ఎక్కడున్నారని బీసీ సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ నిలదీశారు .రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారి వారిచ్చే తైలాలకు లొంగి బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు తాజాగా జరిగిన కులగణంలో బీసీలను తగ్గించుకోవడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని వెంటనే కులగనన జరిపించి బీసీ రిజర్వేషన్ ను రాజ్యాంగపరంగా రిజర్వేషన్ కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అలా కాకుండా బీసీలను చిన్నచూపు చూస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు శివన్న మాట్లాడుతూ కులవృత్తులను బీసీలను చిన్న చూపు చూసే విధంగా సంఖ్య తగ్గించుకోవడం అత్యంత నీచమైన పనిని కేవలం ఓటు బ్యాంకుగా బీసీలను చూస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరు ఎక్కువ ఉన్నారు ఎవరు తక్కువ ఉన్నారో ఓటు ద్వారా చూపిస్తామని హెచ్చరించారు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సమితి అధ్యక్షుడు పటేల్ రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీ లందరూ సహాయశక్లా ప్రయత్నించి అరాచక బిఆర్ఎస్ పాలనను అంతమొందించారని అట్లాంటి బీసీలను విస్మరిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుక్క మోహన్ బాబు మాట్లాడుతూ కేసీఆర్ అయంలో సమగ్ర కుటుంబ సర్వే ఒక్కరోజు నిర్బంధించి మనుషులను వస్తువులను వాహనాలను పశుపక్షాదులన్నిటిని కూడా ప్రతిదీ లెక్కలోకి తీసుకున్నారని అట్లాంటిది వలస పోయిన బీసీలను లక్షల తగ్గించి చూపడం కాంగ్రెస్ పార్టీ ఘోరమైన చర్యని బీసీలు తలుచుకుంటే రెడ్డిల పుట్టగతులు ఉండవని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు రవి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న కులగలను సర్వే ను రి సర్వే చేయాలని కోరడంలో తప్పేంటి అని ఆయనను ఏ విధంగా శాఖాజ్ నోటు ఇస్తారని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్నకు ప్రతి ఒక్కరు మద్దతుగా ఉండి బిసి కులగనన రీసర్వ్ చేయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కదిరి అంజయ్య మడివాల నగేష్ రవికుమార్ బాలరాజ్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో గండీడ్ మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం ఉపాధ్యక్షులు గడ్డమీది మల్కయ్య,భద్రేశ్వర్, ప్రధాన కార్యదర్శి మోహన్, నాయకులు దశరథ్,కృష్ణయ్య, నర్సింలు,రామకృష్ణ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుపై హర్షం..



**కోస్గి మేజర్ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల బిజెపి నాయకత్వం సంబరాలు జరుపుకున్నారు. శనివారం స్థానిక శివాజీ చౌరస్తాలో బాణసంచాలు కాలుస్తూ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి గెలుపొందడం గర్వించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో ఢిల్లీ ప్రజలు విసిగి వేసారి పోయారని, కేసిఆర్ ప్రభుత్వం అవినీతితో రాజ్యమేలిందని అన్నారు. మోడీ నాయకత్వం పట్ల ఢిల్లీ ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో అధికారం ఇచ్చారని, ఆకాంక్షల మేరకు, ప్రజల కోసం పనిచేసే పార్టీ బిజెపి అని ఢిల్లీ ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కోటకొండ రాము, బీడీల శ్రీకాంత్,సీబీ వెంకటేష్,యాదయ్య గౌడ్ తదితరులున్నారు.

## మాగనూరులో ఇందిరమ్మ నమూనా భవనం భూమి పూజ



**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో మట్లాడుతూ శనివారం మాగనూరు మండల కేంద్రంలోని మండల సముదాయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ జి శంకర్, డి ఈ హరికృష్ణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రజలకు లబ్ధిదారులకు అవగాహన కల్పించడం కోసం మాగనూరు మండలం సముదాయం లో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు యొక్క ఇంటి మోడల్ గా నిర్మాణం చేపట్టాలని తెలిసే విధంగా నిర్మాణం చేపడుతున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రహమతద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలప్ప, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల ప్లాట్ల కోసం రిలే నిరాహార దీక్షలు



- కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ హైదరాబాదులో ధర్నా
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- దుంపాయికుంటలో లబ్ధిదారులకు ప్లాట్లు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం.
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి. జబ్బార్.

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీ లోని దుంపాయి కుంటలో ఉన్న ప్రభుత్వ స్థలంలో లబ్ధిదారులకు ఇచ్చిన ప్లాట్ల ఏర్పాట్లను చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అమరచింత మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు ఎండి. జబ్బార్ రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తూ మాట్లాడారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బి. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన రిలే నిరాహార దీక్ష సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ గత 28 ఏళ్ల కిందట పట్టణంలోని దుంపాయికుంటలో ఇల్లు లేని నిరుపేదలకు అప్పటి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి ఇండ్ల పట్టాలు ఇచ్చారని తెలిపారు. అప్పటినుంచి నేటి వరకు లబ్ధిదారులకు ఆ స్థలంలో ఇండ్ల పట్టాల పొజిషన్ చూపెట్టకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. గత రెండున్నర ఏళ్ల కిందట లబ్ధిదారులు దుంపాయికుంటలో గుడిసెలు వేసుకుని నివాసాలు ఏర్పాటు చేసుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని ఆయన ఆందోళన చెందారు. రాష్ట్రవ్యాప్తంగా 69 కేంద్రాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలందరూ గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్నారని జబ్బార్ తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని గత ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పది లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేసి నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 10న హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహిస్తున్నామని జభార్ తెలిపారు. ఈ మహా ధర్నాకు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించేటట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమరచింతలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పొజిషన్ చూయించ కుంటే లబ్ధిదారులచే ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని జబ్బారు హెచ్చరించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి, మండల నాయకులు ఆర్ఎన్. రమేష్, వెంకటేష్, అజయ్ లు రిలే నిరాహార దీక్షలలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బుచ్చన్న, అరుణ్, విజయ్, అనంతమ్మ, తిరుమల శ్రీనివాసులు, మంజుల, సులోచనమ్మ, వసంత, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులపై ఆధిపత్యం తగదు



- దురుసుగా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు
- మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల నిరసన
- పద్ధతి మార్చుకోవాలి కమిషనర్ కు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



**పాలమూరు మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికులపై అధికారుల ఆధిపత్యం తగదు అని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు. మున్సిపల్ కార్మికులపై మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఆదిపత్య ప్రవర్తన తీరును నిరసిస్తూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి కమిషనర్ ఛాంబర్ ను ముట్టడించి నిరసన తెలిపారు. కమిషనర్ ప్రవర్తన తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల పట్ల అశ్లీలంగా మాట్లాడే అధికారిని రాష్ట్రంలో ఎక్కడ చూడలేదని వాపోయారు. చాలీచాలని వేతనాలతో మున్సిపాలిటీలో పనిచేస్తున్న బడుగు బలహీన వర్గాల పేద కార్మికులను మున్సిపల్ కమిషనర్ అసభ్యంగా, కించపరిచేలా మాట్లాడుతున్నారని కార్మికులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. కార్మికులపై చేయి, కుర్చీ ఎత్తి బెదిరించడం, ప్రజల ముందు అవమానపరచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులపై ఆధిపత్య ధోరణి తగదని సూచించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ తన ప్రవర్తన మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, కార్మికుల తరుపున సమ్మె కైనా సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ చరిత్రలోనే ఎన్నడూ లేని ఘటనలు కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధిపత్య భావజాలంతోనే వల్గర్ మాటలు,దూషణలు, దుర్మార్గ విధానాలు కమిషనర్ అనుసరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఎంతోమంది కమిషనర్లను కార్మికులు చూశారని, కార్మికులతో సావధానంగా నడుచుకోవాలని, నచ్చజెప్పి పనులు చేయించాలని, పోలీస్ అధికారులను మించి వ్యవహరించడం తగదన్నారు. కార్మికుల పట్ల గౌరవంగా నడుచుకోవాలని సూచించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల వెంకటేశు, ఎర్ర నరసింహులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ,బీసీ కార్మికులైనందువల్లే కమిషనర్ ఇలా వ్యవహరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపించారు. వైఖరి మార్చుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన తీవ్రం చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, పట్టణ కార్యదర్శి రాజ్ కుమార్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలన్న, మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రభాకర్, బాలరాజు, ఉదయ్ కుమార్ ,వెంకటయ్య, వెంకటేష్,తిరుపతయ్య ,చందు, చిన్న కృష్ణ ,శివరాజు, కేశవులు, కృష్ణ ,సాగర్, రాములు పాల్గొన్నారు.

# చాకలి పల్లి వెంకటేశ్వర రెడ్డికి డాక్టరేట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని చాకలి పల్లి గ్రామానికి చెందిన పోతుల వెంకటేశ్వర్ రెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ రేట్ లభించింది ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో డాక్టర్ నాళేశ్వరం శంకరం పర్యవేక్షణలో తెలుగు సినిమా గీతాలు కర్షక జీవన చిత్రణ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు పోతుల కృష్ణారెడ్డి లక్ష్మీ దేవమ్మ దంపతులకు చెందిన వెంకటేశ్వర రెడ్డి ఒకటవ తరగతి నుంచి ప్రాథమిక పాఠశాల చాకలి పల్లి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్పేటలో విద్యను అభ్యసించారు ఇంటర్ డిగ్రీ శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల పాలెంలో ఎం ఏ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాలలో చదివారు హైదరాబాదులో టీపీటీ ఐఏఎస్ ఈ మాసబ్ ట్యాంకులో పీ హెచ్ డి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో చదివారు ఇంటర్ డిగ్రీలో అన్ని సబ్జెక్టులలో ప్రతిభ కనబరిచి ప్రతి ప్రతిభ కనబరిచి ప్రతి సంవత్సరం ధర్మ నిధి ప్రతిభ పురస్కారాలు 10 సార్లు నగదు బహుమతులు అందుకున్ననని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు ఎం ఏ ఎంట్రన్స్ లో ఆరో ర్యాంకు సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఎమ్మే తెలుగు పూర్తి చేశానని తెలిపారు ఎమ్ ఏ చదువుతున్న సమయంలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఎంఏ ఎంట్రన్స్ పుస్తకం యుజిసి నెట్ ఏపీ సెట్ కు సంబంధించిన పేపర్ 2 పేపర్ 3 రెండు పుస్తకాలను ప్రాగ్మా పబ్లికేషన్ కి రాశానని తెలిపారు ఈ పుస్తకాలు అన్ని బుక్ సెంటర్లో అమెజాన్ లో అందుబాటులో ఉన్నాయి 10 జాతీయ రెండు అంతర్జాతీయ సెమినార్లలో పత్ర సమర్పణ చేసినట్లు వివరించారు వివిధ సాహిత్య పత్రికల్లో అనేక వ్యాసాలు రాసినట్లు చెప్పారు మహబూబ్నగర్ పట్టణంలో గల పాలమూరు విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఎంవీఎస్ లో ఎం ఏ విద్యార్థులకు అకాడమిక్ కన్సల్టెంట్ గా కొంతకాలం పని చేసినట్లు తెలిపారు తన పిహెచ్డీకి సహకరించిన ఆచార్య మాదిరెడ్డి అండమ్మ ఆచార్య మసన చెన్నప్ప ఆచార్య ననుమాస స్వామి ఆచార్య సూర్య ధనంజయ చాకలి ఐలమ్మ విశ్వవిద్యాల ఉపకులపతి ఆచార్య వెల్దండ నిత్యానందరావు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సాయి కమలాకర్ శర్మ ఉస్మానియా తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పి వారి జారాణి కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ డాక్టర్ రఘు డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ గంజి శశిధర్ డాక్టర్ అనుగంటి సురేష్ కేంద్రీయ విశ్వవిద్యాలయం గుల్బర్గా వారికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామీణ ప్రాంతంలో ఓ రైతు కుటుంబంలో పుట్టి పెరిగి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో డాక్టర్ పరిశోధక విద్యార్థులు ఉస్మానియా జేఏసీ నేతలు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

## 11న కోస్గికి కేటీఆర్ రాక..
## నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే.

**- కోస్గిలో పార్టీ కార్యకర్తల సమావేశం.**



**కోస్గి మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈనెల 11న కోస్గిలో తలపెట్టిన రైతుల నిరసన ధీక్షలో పాల్గొంటారని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు.శనివారం కోస్గిలో విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై ప్రమాణం చేసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి 6గ్యారంటీల అమలు తీరు సరిగ్గా లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జనవరి26 నాడు రైతు బంధు,ఇందిరమ్మ భరోసా ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 6గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు.ఆడపిల్లల పెళ్ళిలకు తులం బంగారం,మహిళలకు 2500 ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు.రైతులకు మద్దతుగా నిర్వహించే నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారేంటిలపై నిలదీసేందుకె కేటీఆర్ కోస్గికి వస్తున్నారని,అడ్డగోలు హామీలు ఇచ్చి,రామన్న దెబ్బకు దిగివచ్చిన రేవంత్ రెడ్డి రైతు బంధు ఇస్తానని చెప్పి రైతులకు ఒక్క ఎకరాకు మాత్రమే రైతు బంధు ఇచ్చిన అది కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రవంచ సభలో రైతు ఖాతా లో టకి టకి మని డబ్బులు వేస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి కి అధిష్ఠానం అపాయింట్ మెంట్ ఇవ్వని పరిస్థితి ఉందని,దీని బట్టి కాంగ్రెసులో ముఖ్యమంత్రి స్థాయి అర్థం చేసుకోవచ్చునని అన్నారు.మహిళలకు 2500,తులం బంగారం,రైతు భరోసా,రైతు బంధు,ఇందిరమ్మ ఇళ్ల,అమలు చేయాలని డిమాండ్ చేశారు.11న జరిగే నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్యాసం రామకృష్ణ, ఎండి సలీం, దామోదర్ రెడ్డి, జనార్ధనరెడ్డి, వెంకట్ నర్సిములు,కటికె నర్సింలు,హనుమంతు, చంద్రవంచ సాయిలు, భీములు, నీలప్ప, రుద్రప్ప, రాజశేఖర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, కోనేరు సాయప్ప.

## బిజెపి పట్ల నమ్మకంతోనే.....



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** ప్రధాని మోడీ. బిజెపి పార్టీ వైపే దేశ ప్రజలు ఉన్నారు అనడానికి ఢిల్లీ ప్రజల తీర్పే నిదర్శనం అని బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల నారాయణ అన్నారు. శనివారం వీపనగండ్ల లో ఆయన మాట్లాడుతూ ఇరవై ఏళ్లకు పైగా అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు అందుదాటులో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసి ప్రజల విశ్వసాన్ని పొందిందని అయన అన్నారు. అవినీతి రహిత పాలన కోసం బిజెపిని ఢిల్లీ ప్రజలు అదరించి ఓట్లు వేసి అధికారం కట్టబెట్టడం బిజెపి శ్రేణులను ఉతేజ పరిచ్చిందని ఆయన అన్నారు. ఢిల్లీ ప్రజలకు బిజిపి నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శనివారం హరికృష్ణ, భారతి వివాహ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అల్వాల రాజశేఖర్ రెడ్డి,పెద్దొడ్డి రామకృష్ణ, సద్దల్లోనిపల్లి గోపాల్, టిటిసి నరసింహ, గార్లపాడు కే మల్లేష్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం...






**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్.పి డి. జానకి నేతృత్వంలో పోలీసు అధికారులకు నూతన న్యాయ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈపూరి రాములు ద్వారా నూతన చట్టాలపై అవగాహన, నూతన నేర చట్టాలు బి.ఎస్.ఎన్, బి.ఎన్.ఎస్, ఎన్.ఎస్.ఎస్, పై అధికారులకు పూర్తి అవగాహన కొరకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖను నూతన చట్టాల అమలులో సమర్థంగా తీర్చిదిద్దడానికి అవగాహన సదస్సు శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులకు కొత్త చెట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి డి. జానకి మాట్లాడుతూ.. నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు, విదారణలో పాటించవలసిన నూతన విధానాల పై క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు అందరు సంపూర్ణ సమజ్ఞానం, అవగహన కలిగి ఉండాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. కొత్త చట్టాల ద్వారా కేసుల విచారణ వేగంగా పూర్తవుతుందని న్యాయ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడటంలో నూతన చట్టాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్ శాఖ నూతన చట్టాలను సమర్థంగా అమలు చేసే దిశగా ముందుకెళ్తుందని తెలిపారు. నూతన చట్టాలను సమర్థంగా అమలు చేయడానికి మహబూబ్‌నగర్ పోలీస్ శాఖ ఈలాంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఇకమీదట కూడా నిర్వహించబడునని తెలిపారు. లీగల్ అడ్వైజర్ ఈపూరి రాములు నూతనంగా అమలులోకి వచ్చిన భారత న్యాయ నియమావళి బి.ఎన్.ఎస్, భారత సాక్ష్య నిబంధన బి.ఎస్.ఎన్, భారత న్యాయపరమైన భద్రతా నిబంధన ఎన్.ఎస్.ఎస్ గురించి వివరించారు. కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు వివరించడంతో పాటు కేసుల దర్యాప్తును నూతన చట్టాల ప్రకారం మరింత వేగవంతం చేసే మార్గదర్శకాలను అందించడం, అరెస్ట్ ప్రొసీజర్స్, లాండ్ డిస్పుట్, కేసులలో ఆడియో, వీడియొ రికార్డింగ్, సామాజిక అసౌకర్యానికి కారణమయ్యే నేరాలపై చర్యలు తీసుకునే విధానం గురించి వివరించడం. ఈ చట్టాల ప్రకారం పోలీసుల బాధ్యతలు, దర్యాప్తులో మార్పులు, న్యాయపరమైన చర్యలు ఎలా ఉండాలనే అంశాలపై స్పష్టత ఇచ్చారు. డిజిటల్ నేరాలు, మహిళల భద్రత, పిల్లల రక్షణ, సైబర్ నేరాలపై కొత్త చట్టాలు ఎలా సహాయపడతాయో వివరించారు. అనంతరం పోలీసు అధికారులకు వున్న సందేహాలకు లీగల్ అడ్వైజర్ సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమములో అదనపు ఎస్పీ రాములు, డిఎస్పి వెంకటేశ్వర్లు, డి.సి.ఆర్.బి డిఎస్పి రమణ రెడ్డి, డి.టి.సి డిఎస్పీ గిరిబాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్, జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, విమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, జిల్లాలోని %ూనూ%లు పాల్గొన్నారు.

## రండి..సర్కారు కళాశాలలో చేరండి.



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రవేశాలపై శనివారం”రండి మన ప్రభుత్వ కళాశాలలో చేరండి” అంటూ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన లింగంపల్లి, చౌదూర్, పోమాల్, కొల్లూరులలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు మద్దిలేటి మాట్లాడుతూ.. మా కళాశాలలో చేరండి. పరిపూర్ణమైన విషయపరిజ్ఞానం, ఉన్నతమైన విద్య అర్హతలు కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన బోధన అందిస్తామని, సౌకర్యాలతో కూడిన స్వచ్ఛమైన వాతావరణంలో విద్య కొనసాగుతుందని, స్కాలర్షిప్ లు పొందవచ్చని, ప్రభుత్వ కళాశాలలో ఎంపీసీలో చదివిన విద్యార్థులకు ఎంసెట్ పరీక్షలో అర్హత సాధిస్తే ఇంజనీరింగ్ సీటు పొందవచ్చని, నవాబుపేట్ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కళాశాల అందుబాటులో ఉంటుందని, ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులు లక్ష్మణ్, సతీష్, మల్లేష్, మురళి, వెంకటయ్య, సుధారాణి, రాధిక, ఎంఈఓ నాగ్య నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పేటలో భాజపా విజయోత్సవ సంబరాలు...!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఢిల్లీ ఎన్నికల ఫలితాల విడుదల సందర్భంగా శనివారం భారతీయ జనతా పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో విజయకేతనం ఎగురవేసి రెట్టింపు ఉత్సాహంతో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా భాజపా పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ ని ఓడించిన ప్రవేష్ వర్మ కి డిల్లీలో బీజేపీ పార్టి విజయానికి కారకులైన ఢిల్లీ ఓటర్లకు, ఢిల్లీ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీలో గత మూడు ఎన్నికలలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలుచుకోలేకపోయిందని, మరి ముందున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కు ఇదే గతి పడుతుందని భారతీయ జనతా పార్టీ గల్లీలో కూడా గెలిచి చూపిస్తుందని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్య యాదవ్ తిరుపతి రెడ్డి మిర్చి వెంకటయ్య కృష్ణ జ్యోతిసాయిబన్న నందు నామాజీ టౌన్ బిల్డర్ వెంకట్ రాములు శ్యాంసుందర్ గౌడ్ దత్తు సైదప్ప డీలర్ అశోక్ రమేష్ సత్యనారాయణ పాండు మోహన్ మొగులప్ప తాజుద్దీన్ చేతన్ మరియు ఇతర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గౌరిరెడ్డిపల్లి లో ఘనంగాస్వయం పరిపాలన దినోత్సవం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారము ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరోజుఉపాధ్యాయులైన వేళ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కే సంధ్య టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం, ఎడ్యుకేషన్ సెక్రటరీగా వై శివాని టెన్త్ క్లాస్ తెలుగు మీడియం, డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ గా ఎం అక్షయ టెన్త్ క్లాస్ తెలుగు మీడియం, రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా పి అక్షర టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం, కలెక్టర్గా ఎం అంజలి టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం, జాయింట్ కలెక్టర్గా జి పౌర్ణమి టెన్త్ క్లాస్ తెలుగు మీడియం, అడిషనల్ కలెక్టర్గా పి మల్లేశ్వరి టెన్త్ క్లాస్ తెలుగు మీడియం, డీఈవో వి.నిహారిక టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్గా పి. చింటు టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం ,ఎంఈఓ ఎ.పల్లవి టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం వ్యవహరించడం జరిగింది. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ తమ విధులను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కే సుధాకర్ రెడ్డి , పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ కే శివప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందము పాల్గొనడం జరిగింది. వివిధ సబ్జెక్టులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ప్రథమ ద్వితీయ బహుమతులను మరియు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల వ్యవహరించిన అందరు విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెమెంటోలను అందజేయడం జరిగింది.

## 10 నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10న ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈవో ప్రసాద్,పూజారి వెంకటేశ్వర్లు తెలిపారు. 10న విశ్వక్షేన పూజ,11న శకటోత్సవం, ఎదుర్కొల్లు,ప్రభోత్సవం,12న ఉదయం 11:45 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, రాత్రికి రథోత్సవం,13న దో పోత్సవం,14న బాలభోగం, వసంతోత్సవం నిర్వహించినట్లు తెలిపారు.

## మోడీ సుపరిపాలనకు ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారు

### మండల బిజెపి నాయకులు గువ్వాని నవీన్



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనకు ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని మండల బిజెపి నాయకులు గువ్వాని నవీన్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ తో జయకేతనం ఎగిరేవేయడంతో శనివారం బిజెపి శ్రేణులు మండల కేంద్రమైన లింగాలలోనీ ప్రధాన కూడలిలో బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకుంటూ మిఠాయిలను పంపిణీ చేసి విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని అన్నారు. ఢిల్లీ ప్రజల తీర్పుతో అవినీతిలో కురుకపోయిన 12 ఏళ్ల ఆప్ పరిపాలనను తెరదించుతూ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో సహ ఆప్ దిగ్గజనేతలు ఓడిపోయారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చితికిలబడిందని, వరుసగా మూడోసారి ఖాతా తెరువకుండా గుండు సున్నతో హ్యాట్రిక్ సాధించిందని ఎద్దేవా చేశారు. బిజెపి విజయం చారిత్రాత్మకమని ఢిల్లీ అసెంబ్లీ 70 స్థానాల్లో 48 చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలుపొంది 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీని బిజెపి కైవసం చేసుకోవడం బిజెపి పట్ల ప్రజల విశ్వాసనీయతకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల నాయకులు గువ్వాని నవీన్, విష్ణు చారి, మహేష్, లింగస్వామి, శ్రీనివాసులు, చంద్రమోహన్, శివ, కిషోర్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ లెనిన్ గౌడ్ కు స్వాగతం పలికిన మోహన్ నాయక్, టిక్కు నాయక్.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ కి నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విచ్చేసిన లెనిన్ గౌడ్ కి మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి,శాల్వాతో సన్మానం చేయడం జరిగింది. గతంలో రాజాపూర్ మండలంలో విధులు నిర్వహించగా, మళ్లీ బాలనగర్ మండలానికి నూతనంగా ఎస్సై రావడం సంతోషకరం అన్నారు,యువ నాయకుడు ఎస్.మోహన్ నాయక్,అభిమన్యు యువసేన సభ్యులు ఆర్.టీకు నాయక్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామనికి చెందిన బ్యాగరి చిన్న అంజయ్య(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి,లక్ష్మణ్,డీలార్ చెన్నరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ అల్వాల శ్రీశైలం,సాయిలు,అల్లె శ్రీశైలం,బ్యాగరి యాదయ్య, శేఖర్,వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు,యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ముదిరాజులే తెలంగాణ మూలవాసులు

### - ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్





**బిజినపల్లి మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రాంతంలో తెలుగు ముదిరాజుల మనుగడ అత్యధిక శాతం ఉండడంతోనే ఈ ప్రాంత మూల వాసులైన తెలుగు ముదిరాజుల పేరేతోనే తెలంగాణ పేరు వచ్చిందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం జిల్లా మత్స్యకార సహకార సంఘం క్యాలెండర్ ను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, జిల్లా మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి అంజనేయులు, ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జునతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా మరోసారి అత్యధిక జనాభా ఉన్న కులం ముదిరాజులేనని రుజువైందని అన్నారు. బీసీలలో 300 కులాలు ఉన్న అందులో అత్యధిక జనాభా కలిగిన కులం ముదిరాజులదెని ఇంత జనాభా ఉన్న ముదిరాజులు సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యం సాదించకపోవడంతోనే అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 70 సంవత్సరాల కాలంలో 20 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలుగా, ఇద్దరు ఎంపీలుగా ముదిరాజుల నుండి ప్రాతినిథ్యం వహించారని తెలిపారు. 20 మందిలో ఆరు మంది ఎమ్మెల్యేలు ఈ ఉమ్మడి పాలమూరు జిల్లాల నుండి ప్రాతినిత్యం వహించారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే మత్స్యకార కుటుంబాల్లో వెలుగులు వస్తాయని అన్నారు. అలాగే స్థానిక సంస్థల్లో, చట్ట సభల్లో ప్రాతినిధ్యం పెరగాలంటే ముదిరాజులంతా సంఘటితం కావాలని కోరారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారులకు ఏచిన్న అవసరము ఉన్న తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. జాతి సంక్షేమం కోసం పోరాడేందుకు ఎప్పుడు ముందుటానని తెలిపారు. మండల కేంద్రంలో ముదిరాజుల సంఘం భవనానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ముదిరాజుల ఐక్యత కోసం ప్రతి గ్రామంలో పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్లు మంజుల రాములు, మస్కూరి బంగారయ్య, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, తిరుపతయ్య, ఇండ్ల శ్రీనివాసులు, గంగనమోని రాములు, సొప్పరి బాలస్వామి తదితరులు ఉన్నారు.

## 286వ సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందాం,జీవిత విశేషాలు.

### - అభిమన్యు యువసేన సభ్యులు,లంబాడీల ఐక్యవేదిక జడ్చర్ల ఇన్చార్జి రాజారాం నాయక్.





**రాజాపూర్ మేజర్ న్యూస్ :** సేవాలాల్ మహారాజ్ 17 39 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జి నాయక్ తాండ రామావత్ గోత్రంలో భీమా నాయక్ ధర్మిని మాత దంపతులకు జన్మించారు. సేవాలాల్ అను నామకరణం చేశారు. సేవాలాల్ పెరిగిన తర్వాత కొంతకాలం లో మేరమాగా పిలవబడే జగదాంబ దేవి ప్రత్యక్షమై సేవాలాల్ ని నాకు అప్పజెప్పమని భీమా నాయక్ ను అడుగుతుంది,అమ్మవారికి వాగ్దానం ప్రకారం సేవాలాల్ అందుకు ఒప్పుకోడు తల్లిదండ్రులు సేవలు అమ్మవారికి అప్పగిస్తుంటే నేను శాకాహారిని జగదాంబ కనుక ఆమెకు ఎలాంటి జీవ లను బలి చేయదలచు కోలేదని అంటాడు. మెరామా సేవాలాల్ కు ఎన్నో కష్టాల పాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ కారణంగా జరుగుతుందని తాండవాసులు తాండా రాజ్యం నుంచి అతనిని బహిష్కరిస్తారు. అమ్మవారికి మేకలను బలి ఇవ్వకుండా అమ్మవారు శాంతిస్తారని ప్రజలు నమ్మరు,వారి కోరిక మేరకు 7 దేవతలు (సాతి భవాని) లేకపోతే ఇవ్వడానికి నిశ్చయించుకుంటారు ఏడు మేకలను ఏడుగురు అమ్మవారిల ముందు ఉంచుతారు. సేవాలాల్ ప్రజల మూఢక్కా నమ్మకానికి ఏకి భావించడు. అమాయక మూగ జీవుల్ని బలి చేస్తుంటే చూడలేక ఒకవేళ అమ్మవారికి భలే ఇష్టమైతే నేనే బలవుతానని సేవాలాల్ ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకొని అమ్మవారి కాళ్ళ దగ్గర పడేస్తారు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తారు. అమ్మవారు సేవలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది. ఇన్నాళ్లు నేను పెట్టే పరీక్షలు సేవాలాల్ నెగ్గాడు నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు ఇతని నాయకత్వంలో ప్రయాణించండి అని జగదంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి సేవాలాల్ జగదంబ మాతనే మార్గదర్శకురాలిగా గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకుని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు ఆరు నెలల ప్రాయంలోనే సేవాలాల్ కొండపైన చాముండేశ్వరి దేవత మూర్తులతో ఆటలు ఆడుకునేవాడు. చాముండేశ్వరి అమ్మవారు ఆటలు ఆడటం రహస్యంగా గమనించి విచారిస్తే ప్రతి దినం అలాగే ఆడుకుంటున్నాడు. తిరిగి పెద్దవాడైనా సేవాలాల్ ఆవులు కాసేవాడు తల్లి సద్ది కట్టేసి అది ఎవరికో ఇచ్చి ఆవులు వెంట అడవుల్లోనికి పోయేవాడు. ఒక బంక మట్టితో రొట్టెలు చేసి తినేవాడు. ఈ విచిత్ర ప్రవర్తన తల్లిదండ్రులు తండాల్లోని ప్రజలు ఆశ్చర్యం కలిగించేది. ఇంకా సేవాలాల్ చరిత్ర ఎంతో ఉందని రాజారామ్ నాయక్ తెలిపారు.

## 10న మహాధర్నా

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు తీవ్ర నష్టం చేసిన కేంద్ర బడ్జెట్ కు నిరసనగా తెలంగాణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. తెలంగాణకు ద్రోహం బడా బాబులకు బొజ్యమ్ ధర్నా కరపత్రాలను శనివారం మహబూబ్నగర్ రూరల్ మండలంలోని కోట కదిర గ్రామంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. హనుమంతు కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా పేదలకు పని లేకుండా చేసిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా 6వేల కోట్ల రూపాయలు కూలీలకు బకాయి ఉందని, కార్పొరేట్ శక్తులకు మేలు చేసి, పేదల పొట్ట కొట్టే బడ్జెట్ అని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఇతర రాష్ట్రాలకు ఇవ్వలేదని ఇప్పటి కైనా కేంద్ర బడ్జెట్ సవరణ చేసి ఉపాధి హామీ పథకానికి మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాధర్నాకు కార్మిక, కర్షక, రైతు,వ్యవసాయ కూలీలు బడుగు బలహీన వర్గాల స్కీమ్ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నర్సింలు, యాదయ్య పాల్గొన్నారు.

## కల్లు గీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కిందపడి గీత కార్మికుడు మృతి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (58) రోజు మాదిరిగానే తమ కుల వృత్తిలో భాగంగా కల్లు గీసేందుకు తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళాడు. ఈత చెట్టు పైకి ఎక్కి కల్లు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా చెట్టుపై నుండి కింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో శ్రీనివాస్ గౌడ్ ను హుటాహుటిన మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీనివాస్ గౌడ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు శ్రీనివాస్ గౌడ్ కి భార్య ఓ కూతురు కొడుకు ఉన్నారు. నాగనూల్ గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే శ్రీనివాస్ గౌడ్ మృతి తన వృత్తిలోనే మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలము కున్నాయి.

సూర్య
www.suryaa.com
ఆదివారం
9 ఫిబ్రవరి 2025

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1993-94 విద్యా సంవత్సరానికి చెందిన10వ,తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు.30ఏళ్లు పూర్తి కావడంతో,ఈకార్యక్రమాన్ని అప్పటి గురువులు ప్రమీల,చంద్రకళలతో కలిసి వైభవంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని మురిసిపోయారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గురుకుంట రవీందర్ రెడ్డి అతని స్నేహితులు(1993-94విద్యా సంవత్సరానికి చెందిన)వారు పాల్గొన్నారు.

## 14, 15 తేదీల్లో మన మహబూబ్ నగర్ మహోత్సవం

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 14, 15 తేదీల్లో మన మహబూబ్ నగర్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొట్టమొదటిసారిగా మహోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు పట్టణంలోని రామయ్య బౌలి మినీ ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న శిల్పారామంలో ఉత్సవాలు జరుగుతాయని ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వాహన , ఎలక్ట్రిక్ వాహన , బంగారు వ్యాపార సంస్థలు, మహిళా సంఘ సభ్యుల ఉత్పత్తులు, వస్త్ర వ్యాపార సంస్థలు, హోటల్స్,చేనేత కళలు, ఫర్నిచర్,మొబైల్ ఎలక్ట్రానిక్, సోలార్ విద్యుత్తు, వ్యవసాయ, ఆస్పత్రి సంస్థలు వ్యాపార అనుబంధ సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు. సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణం కొత్తగంజి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ 38వ వారోత్సవాల్లో భాగంగా శనివారం మూడా చైర్మన్ లక్ష్మణ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ స్వప్న లక్షణ్ యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డితో కలిసి లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలపై నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండేలా చూడాలని లక్ష్మి నరసింహ స్వామిని వేడుకున్నారు.పూజా కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రశాంత్, నరసింహ, లక్ష్మణ్ నాయక్, దేవాలయ అధ్యక్షులు పోల శ్రీనివాస్, దేవాలయకం కమిటీ ప్రతినిధులు, అర్చకులు పాల్గొన్నారు.

### ఢిల్లీలో బిజెపి పార్టీ ఘనవిజయంతో గల్లీ టు ఢిల్లీ సంబరాలు...



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఢిల్లీ ఎన్నికల్లో 27 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేసి ఘనవిజయం సాధించిన సందర్భంగా. దేవరకద్ర బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కే కృష్ణంరాజు వారి ఆధ్వర్యంలో. బిజెపి మండల కార్యకర్తలతో కలిసి స్థానిక పాత బస్టాండ్ లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది.అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాచాల రాజు, మండల ఉపాధ్యక్షులు కొండా వెంకటేశ్వర రెడ్డి . నాగి రెడ్డి.సత్యనారాయణ. విద్య సాగర్, శేఖర్ , దొడ్ల శ్రీనివాసులు ,వాకిటి ఆంజనేయులు,నట్టలి కృష్ణయ్య,తిమ్మన్న, శ్రీను,మాసి రెడ్డి, కురుమయ్య,అప్పి,రమేష్, వెంకటేష్, నరేష్,మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

### ఘనంగా బిజెపి సంబరాలు...



**వెల్దండ మేజర్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బాణాసంచాలు పేలుస్తూ. స్వీట్లు పంపిణీ చేస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా. బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మాట్లాడుతూ. రాహుల్ గాంధీ అరవింద్ కేజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. బిజెపి తాలూకా ఇన్చార్జి శేఖర్ రెడ్డి. మండల అధ్యక్షులు యాదగిరి. నాయకులు. కృష్ణారెడ్డి. పాండు. విష్ణు గౌడ్. కుమార్. శ్రీనివాస్ రెడ్డి. శివ. పర్వతాలు. తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యాణ్యత ఇస్తుంది



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 142 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్,మరియు. 60 సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మేస్ చార్జీలు పెంచి, మెరుగైన వసతులతోపాటు పాఠశాలలో మౌలిక వసతులు మంచి భోజనం వసతులు కల్పిస్తూ ఆ దిశగా విద్యార్థుల కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. క్యూఆర్ కోడ్ స్టడీ మెటీరియల్ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇస్తున్నామని చెప్పారు. కౌకుంట్ల మండలంలోని వివిధ పల్లెల నుంచి రెండు మూడు కిలోమీటర్ల దూరం నుండి నడుచుకుంటూ వస్తున్న విద్యార్థుల కోసం కోజెట్ కంపెనీ ద్వారా సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఎక్కువగా సెల్ఫోన్ చూస్తూ టైంపాస్ చేస్తున్నారని చదువు పట్ల శ్రద్ధ కలిగి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు, కౌకుంట్ల మండలానికి మంచి పేరు తేవాలని దేవరకద్ర ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా కౌకుంట్ల మండలం, ముచ్చింతల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు కాలినడకన వస్తున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. కౌకుంట్ల మండలంలో జూనియర్ కళాశాలకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కురుమూర్తి దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శివప్రసాద్, ఎమ్మార్వో కృష్ణయ్య, విద్యా కమిటీ చైర్మన్ రాధా, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అంటూ రైతుల కొరకు నిరంతరం సేవలు అందిస్తుంద.మని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మండల కేంద్రంలోని విద్యుత్ సబ్స్టేషన్ ఆవరణలో రైతులకు విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్ల ను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకద్ర, కౌకుంట్ల, చిన్నచింతకుంట, మండలాల రైతులకు ఉచితంగా దాదాపు 90 లక్షల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని, మన జిల్లా నాయకుడే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నందుకు రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అడిగిన వెంటనే ఉచిత ట్రాన్స్ఫార్మర్లను, ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంతీయ విద్యుత్ పంపిణీ సంస్థ ద్వారా వ్యవసాయ వినియోగదారులకు, విద్యుత్ నియంత్రికలకు అడిగిన వెంటనే 49 ట్రాన్స్ఫర్లను ఇచ్చినందుకు డిఈ విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో కరెంటు ఉచితంగా ట్రాన్స్ఫర్లను, రైతు రుణమాఫీ, రైతు భరోసా, అనేక కార్యక్రమాలు మన మహబూబ్నగర్ జిల్లా వాసి ముఖ్యమంత్రి ఉన్నందుకే అనుకున్న సమయానికి అన్ని పథకాలు అందుతున్నాయని, అందుకే రైతులు, రాష్ట్ర ప్రజలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మద్దతుగా ఉండాలని, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, చింతకుంట మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, దేవరకద్ర పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, దేవరకద్ర విద్యుత్ శ్రీకాంత్, ఏడీలు, ఏఈలు, విద్యుత్ అధికారులు, ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉన్నత విద్యను అభ్యసిస్తూనే స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** యువత ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసిస్తూనే స్వయం ఉపాధి వరకు దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు యువకులుఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవికి విరమణ తప్ప ప్రజాసేవకు కాదు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవికి విరమణ ఉంటుంది కానీ ప్రజాసేవ చేసేందుకు మాత్రం విరమణ ఉండదని శేష జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేయవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రాలు ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన రమాకాంత్ రావు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పదవి విరమణ పొందిన రమాకాంత్ రావు శేష జీవితం ప్రజాసేవకే అంకితం చేయాలని కోరారు రమాకాంత్ రావు దంపతులను ఎమ్మెల్యే శాలతో సత్కరించారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ 36 సంవత్సరాలు ఉపాధ్యాయ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి గోపాల్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవి విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు సమాజాన్ని చైతన్యం చేయగలిగే ఒకే ఒక్క ఉద్యోగం ఉపాధ్యాయ ఉద్యోగం అని అన్నారు విద్యా బోధనలో అశేష ప్రతిభ బోధించి ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్తులకు బాటలు వేశారని చెప్పారు రమాకాంత్ రాసిన ఆ బాల గోపాలం గోపాల్పేట సంస్థాన చరిత్ర పుస్తకాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి ఆవిష్కరించారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా రమాకాంత్ శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో వేణ చారి డాక్టర్ భూపేష్ ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ రిటైర్డ్ ఎంఈఓ డి బుచ్చయ్య కొంకి వెంకటేష్ అచ్యుత రామారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఢిల్లీలో బిజెపి గెలుపు పై వనపర్తి బి జె పి నాయకుల విజయోత్సవాలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా గారి సారధ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీని మట్టికరిపించి 50 స్థానాలు గెలుపుతో ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి బాణసంచ కాలుస్తూ విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి ఓ బి సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం ఓబిసి మోర్చ రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ బి కుమారస్వామి ఏ సీతారాములు జిల్లా కార్యదర్శి బి రామ్మోహన్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ నవీన్ చారి మండల అధ్యక్షుడు వెంకటేష్ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు కుమార్ కృష్ణ గౌడ్ ద్వారపోగు సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం జేబీ వెంకట్ బొడ్డుపల్లి వెంకటేష్ జిపి వెంకటేష్ ఉందేకోటి అంజి అర్చన కవిత ఎద్దుల రాజు బిస్తీ శివ వెంకటేష్ నాయక్ విజయ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నాయకులు సంబరాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల మండల బిజెపి నాయకులు శనివారం సాయంత్రం టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు 70 స్థానాలకు గాను 48 స్థానాలు గెలుపొందారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాజీ అధ్యక్షుడు అరవింద రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణ యాదవ్ యువమోర్చా అధ్యక్షులు శివ మండల జనరల్ సెక్రెటరీ నాగరాజు మండల సీనియర్ నాయకుడు గంగాధర్ కృష్ణ రాఘవేందర్ రాము బంగరయ్య గణేష్ తదితరులున్నారు.

## ఢిల్లీ పీఠానికి కైవసం చేసుకున్న బిజెపి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో శనివారం రోజు వెలువడిన ఫలితాలు బిజెపి ఢిల్లీలో గెలిచిన శుభ సందర్భంగా మదనాపురం మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ అదేవిధంగా ఈరోజు ఢిల్లీలో ఏ విధంగా బిజెపి గెలిచిందో తెలంగాణలో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా బిజెపి గెలుపొందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు గౌడ్,వెంకటేశ్వర శెట్టి,కృష్ణ యాదవ్,భీమన్న,డీలర్ శీను, దుప్పల్లి కృష్ణ యాదవ్,రాము, భాస్కర్,మహేష్,నాగరాజు, శ్రీకాంత్,ప్రకాష్,రాములు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్ లో గల కుట్టుశిక్షణ కేంద్రాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకురాలు హసీనాతో శిక్షణ కేంద్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు గతంలో రామానంద తీర్థ స్వచ్ఛంద సంస్థ వారు ఈ కేంద్రంను ఏర్పాటు చేశారని తదనంతరం తామే కొనసాగిస్తూ నేటి వరకు 2 నుంచి 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణను ఇచ్చామని ప్రస్తుతం ఈ కేంద్రంలో 30 కుట్టుమిషన్లు ఉన్నాయని ఇందులోను ఆత్యాధునికంగా లోడింగ్, కాలర్, కాజా, బటన్, కుట్లను కుట్టేందుకు సైతం మిషన్లు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు దీటుగా తాము కూడా డ్రస్సులు కుడుతున్నామని తమకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యే ని కోరారు ఇందుకు సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే కొత్త శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మహిళలకు హామీ ఇచ్చారు.

## తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా పాతడమే లక్ష్యం



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా పాతడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు అమ్మాపురం అశ్విన్ కుమార్ పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం పట్ల శనివారం ఆత్మకూర్ లో బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పట్ల దేశ ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి ఢిల్లీ ఫలితాలు ఓ నిదర్శనమని అన్నారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌తో సహా ఆ పార్టీ ముఖ్య నాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వల్లబ్ దాస్ అనిల్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, అశోక్ భూపతి, తమ్మలి విజయ్, కొండాపురం రాము, సద్దల వెంకట రాములు, సమద్, రాజేష్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## అమరచింతలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



**అమరచింత, మేజర్ న్యూస్:** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి ఘన విజయ డంక మోగించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం 7:00 గంటలకు అమరచింతలో బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్యాండ్ భజంత్రీల మధ్య నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేర్వ రాజు, క్యామ భాస్కర్, నరాల నారాయణ, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, వాటర్ శ్రీనివాస్, రాకేష్ శెట్టి, విజయ యాదవ్, మంగా హరికృష్ణ, సందీప్, నరేష్, వంశి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఢీల్లీ గడ్డ పై కమలం వికసించింది.





**కృష్ణ మేజర్ న్యూస్ :** 27 ఏళ్ళ తర్వాత ఢిల్లీ పీఠాన్ని భారతీయ జనతా పార్టీ దక్కించున్న శుభ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.
శనివారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి 48 స్థానాలతో పిఠాని కైవసం చేసుకుందన్నారు. ఈ ఫలితాల్లో ప్రజలు అవినీతి ఆప్ పార్టీ ని ఊడ్చేశారన్నారు. తెలంగాణలో 6 అబద్దాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని భవిష్యత్తులో కమలం వికసించడం ఖాయమన్నారు. భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి గెలుపుతో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందన్ని మోదీ విజన్ తో వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతుందన్నారు.

## సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించటంతో పట్టణ కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణి చేసి ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా కొండయ్య మాట్లాడుతూ... విశ్వ గురువు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ ముక్తు భారత్ నినాదాన్ని తీసుకోని అవినీతి ఆప్ సర్కార్ ను గద్దె దించి వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపీ ని భారీ మెజారిటీ తో 27 సంవత్సరాల తర్వాత గెలించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. తెలంగాణలో కూడా ఉచిత హామీలు, 6 గ్యారెంటీ ల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. భవిష్యత్ లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం బీజేపీ నాయకులు కార్యకర్తలు శక్రి వంచన లేకుండా పని చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పారిశుధ్యం పడకేసింది.





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణములో బి.ఆర్.ఎస్ మున్సిపల్ పాలన అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ మున్సిపల్ పాలనలో పరిశుభ్రత లోపించి అస్తవ్యస్తంగా తయారు అయిందని పదవి కాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలనలో మరింత నిర్లక్ష్యం వల్ల పారిశుధ్యం పడ్కేసిందని మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్ ఆరోపించారు. కోటి 30లక్షల రూపాయలతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ఉపయోగించుకోకుండా చెత్త రోడ్ల ప్రక్కలో వేయడం వల్ల దుర్గంధం వస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అదేవిధంగా రోడ్ల విస్తరణ పానగల్ రోడ్డులో చేపట్టకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లకు ఇరువైపులా ఉన్న ట్రాన్స్ఫర్మర్ల వల్ల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా రామా టాకీస్ దగ్గర మొదట ప్రతిపాదించిన విధంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే వరదలతో తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఎప్పటికపుడు కాలువలోని సిల్ట్ ఎత్తిపోయకపోవడం వల్ల దుర్గాంధంగా తయారైందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణ పారిశుద్దం పట్ల శ్రద్ధ చూపి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. పాలకులు వచ్చి 14నెలలు అవుతున్నా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ చేపట్టకపోవడం అభివృద్ధి పట్ల వారి చిత్తశుద్ధి తెలుపుతుందని అన్నారు. వెంటనే అసంపూర్తి రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత 6నెలలో మున్సిపల్ పాలన అవినీతిమయం గా సాగిందని ఇష్టానుసారం బిల్లులు పెట్టుకొని లబ్ధిపొందారని ఆరోపించారు. పదవీ కాంక్షతో అధికారం చేపట్టి పాలన గాలికి వదిలేశారని అన్నారు పట్టణములో ఏర్పడ్డ అపరిశుభ్రత,అసంపూర్తి రోడ్ల విస్తరణ,కరెంట్ స్థంబాల కొరత కొత్త కాలనీలో ఏర్పడ్డ సమస్యలతో ఒక నివేదిక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గారికి అందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,పి. రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ,బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,కంచే.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్,ఇమ్రాన్, నందిమల్ల. అశోక్, గంధం. పరంజ్యోతి, డాక్టర్.డ్యానియాల్, సూర్యవసం.గిరి, హేమంత్ ముదిరాజ్,మంద రాము, తోట.శ్రీను.పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై సగర కులస్థులు ఏకతాటిపై నిలవాలి సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సుధాకర్



**లింగాల, మేజర్ న్యూస్:** సమస్యల సాధన కోసం పార్టీలకు అతీతంగా సగర (ఉప్పరి) కులస్తులు ఏకతాటిపై నిలవాలని సగరసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ సగర అన్నారు. ఈనెల 16న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించ తలపెట్టిన సగర శంఖారావం బహిరంగ సభ సన్నాహక కార్యక్రమంలో భాగంగా శనివారం అంబటిపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అంబటిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి దుర్గాప్రసాద్ ను సగర యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ నియామక పత్రాన్ని జిల్లా నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతున్న సగర కులస్తులు చైతన్యవంతులై ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కరించబడి అభివృద్ధి పథంలో ముందుకు సాగ గలరని సూచించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరి సహకారంతో సగర కుల అభివృద్ధికి పాటుపడతానని యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ అన్నారు. సగర కులస్తుల రాజకీయ చైతన్యం ఆవశ్యకతను తెలియజేస్తూ గ్రామాల్లో అవగాహన సదస్సులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 16న నాగర్కర్నూల్ లో నిర్వహించే సగర శంఖారావం సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో
సగర సంఘం జిల్లా కోశాధికారి పడకంటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల తిరుపతయ్య,జిల్లా యువజన అధ్యక్షులు వావిలాల రాకేష్, ప్రధాన కార్యదర్శి గౌనీ శేఖర్, లింగాల మండల అధ్యక్షులు వేముల బాషా, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ జనార్ధన్ ,బల్మూరు మండల అధ్యక్షులు చిర్ల వెంకటేష్ , అచ్చంపేట మండలం అధ్యక్షులు సూర్యనారాయణ, సగర సంఘం నాయకులు శ్రీనివాసులు, రాము, లింగాల శివ, బాలయ్య, వావిలాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీలో తప్పిపోయిన చెంచు గిరిజనుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు వితరణ



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల ఎర్రపెంట కు చెందిన నిమ్మల లక్ష్మమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఎంఆర్ఐ) సీతారాం శనివారం వితరణ చేశారు. ఎర్ర పెంటకు చెందిన నిమ్మల శంకర్ గత సంవత్సరం సెప్టెంబర్ 28 న ఎర్ర పెంట సమీపంలోని అటవి ప్రాంతంలో అటవీ ఉత్పత్తుల సేకరణ కొరకు వెళ్లి తప్పి పోయాడు. భర్త తప్పిపోయి 4 నెలలు కావస్తున్న ఆచూకీ లభించకపోవడంతో శంకర్ భార్య లక్ష్మమ్మ తన ఐదుగురు పిల్లలను పోషించుకునేందుకు బతుకు పోరాటం చేస్తున్నది. బాధితురాలి కుటుంబ ఆర్థిక స్థితిగతులను కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకున్న ఎంఆర్ఐ సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహకారాలు అందజేస్తామని భరోసా కల్పించారు. ఆయన వెంట చెంచు నాయకులు సన్నయ్య ఉన్నారు.

## గౌరెడ్డిపల్లి గ్రామంలోఎస్సీ సబ్ ప్లాన్ కింద 80 లక్షల సిసి రోడ్డు పనులను ప్రారంభం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో శనివారము %రాజ% సబ్ ప్లాన్ కింద80 లక్షల సి సీ రోడ్డు పనులు ప్రారంభం చేయడంజరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పం చ సూర్య బాల గౌడుకాంగ్రెస్ పార్టీ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ యువకులు పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అట్టి సి సీ రోడ్డు పనుల లో పాల్గొని ఎమ్మెల్యే కుచ్చుకుల రాజేష్ రెడ్డికి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రామాలయంలో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్తిగల పురాతన దేవాలయం శ్రీ కోదండ రామస్వామి కోవెలలో శనివారం భీష్మ ఏకాదశి వేడుకను సంప్రదాయ రీతిలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామాలయంలో తెల్లవారుజామున 5 గంటలకు శ్రీ సీతారామలక్ష్మణ సమేత మూలవిరాట్లను పంచామృతాలతో అభిషేకించి నూతన పట్టు వస్త్రాలు, పుష్పమాలలు అలంకరించి నివేదన సమర్పించారు. సుప్రభాత సేవ, విష్ణు సహస్ర పరాయణం, గోవింద నామార్చన, హనుమాన్ చాలీసా పారాయణంతో వేదోక్తంగా పూజలు నిర్వహించారు. అత్యంత శక్తివంతమైన ప్రసిద్ధి చెందిన శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం యొక్క మూలాన్ని గుర్తించడానికి ఈ పర్వదినాన్ని జరుపుకుంటారని ఆలయ అర్చకులు దారూరి రామాచార్యులు, సుదర్శనాచార్యులు తెలిపారు. గొప్ప యోధుడు, జ్ఞానవంతుడు, ధర్మానికి చిహ్నంగా భావించే భీష్ముడు కురుక్షేత్ర సంగ్రామంలో అంపశయ్యపై ఉన్న సమయంలో తనను చూసేందుకు వచ్చిన శ్రీకృష్ణుని చూసి పురుషోత్తముడైన శ్రీమన్నారాయణునిగా గుర్తించి అమితానందంలో కీర్తించిన పలుకులే విష్ణు సహస్ర నామాలుగా ప్రసిద్ధికి ఎక్కాయి.తన జీవిత కాలంలో ఎన్ని సమస్యలు ఎదురైనా తన ప్రతిజ్ఞ (ఇచ్చిన వాగ్దానాలను) ఉల్లంఘించని భీష్మాచార్యుడు భవిష్యత్ తరాలకు నీతి, సత్యం ధైర్యం పరంగా గొప్ప ఆదర్శప్రాయుడని అన్నారు. భీష్ముడు నిర్యాణం అనంతరం వచ్చిన ఏకాదశి కాబట్టే భీష్మ ఏకాదశిగా జరుపుకునే ఈ పర్వదినాన్ని మహా విజ్ఞానానికి నిలువెత్తు దర్పణాలుగా నిలిచే విష్ణు సహస్ర పారాయణం చేస్తే అన్ని శుభాలు జరుగుతాయని భక్తులు విశ్వసిస్తారని అన్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ముఖ్య కార్యకర్త పాపిశెట్టి అశోక్ శెట్టి మహిళ పాల్గొన్నారు.

### శిశు సంజీవని ( ఎస్. ఎన్. సి. యు) సేవలను వినియోగించుకోండి.

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి.



**అచ్చంపేట మేనేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలోని ఎస్ ఎన్ సి యు శిశు సంజీవని కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిశు సంజీవనిలో అడ్మిట్ అయిన చిన్నారుల ఆరోగ్యం గురించి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రశాంత్ ను అడిగారు. ఎస్ ఎన్ సి యు లోచేరిన చిన్నారుల తల్లులతో డి.ఏం. హెచ్.ఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ. తల్లిపాల ప్రాముఖ్యత, వెచ్చదనం, కంగారు మదర్ కేర్ గురించి తల్లులకు అవగాహనకలిగించారు. తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులను, ప్రీటర్మ్ బేబీస్, పసిరికలు తదితర సమస్యలతో బాధపడే చిన్నారులను ఈ శిశు సంజీవనిలో చేర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం అచ్చంపేట పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రలో టీకాకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టీకాలు ఇస్తున్న చిన్నారుల మరియు గర్భవతుల జాబితాను, వ్యాక్సిన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తారా సింగ్, డి. పి. ఒ రేనయ్య, డివిజన్ ఉప మలేరియా అధికారి బిక్కులాల్, పర్యవేక్షకుడు హనుమంతు, ఎన్ .ఎం. లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకోండి.

## మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి మీ సేవలో దరఖాస్తు చేసుకొనుటకు ఆన్లైన్ సైట్ ఓపెన్ కావడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్ ఫారం, కుటుంబ సభ్యుల అందరివి ఆధార్ కార్డు జిరాక్స్ లు, అడ్రస్ సంబంధించి ఏదైనా అడ్రస్ ప్రూఫ్, కార్డులో ఈ యాడ్ కాని వాళ్లు కూడా యాడ్ చేయించుకోవచ్చునని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వారు ఇదివరకు ఉన్న రేషన్ కార్డులో డిలీట్ చేపించుకున్న తర్వాతే మీ సేవలో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవలెనని సూచించారు.

# అమ్రాబాద్, పదరా మండలాల విద్యుత్ సమస్యకు పూర్తి పరిష్కారం

**- త్వరలో రెండు మండలాలకు 220 / 33 భారీ సబ్ స్టేషన్ ఏర్పాటు**

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అమ్రాబాద్, పదరా మండలాల విద్యుత్ సమస్యకు పూర్తి పరిష్కారం చూపిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు శనివారం అచ్చంపేటలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సమీక్షలో విద్యుత్ శాఖ డిఈ,ఏడిఈ, ఏఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్రాబాద్. పదర మండలాలలో ఉన్న విద్యుత్ సమస్యను రైతులు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని వెంటనే ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి అమ్రాబాద్ పదరా మండలాలకు 220 /33 కె.వి సబ్ స్టేషన్ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు త్వరలో అనుమతులు రాబోతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు అమ్రాబాద్ పదరా మండలాలకు సరఫరా అయ్యే విద్యుత్ ప్రధాన లైన్ పైన ఆరు సబ్ స్టేషన్ లు ఉన్నాయి వాటి వలన సమస్య ఏర్పడి రైతులు ఇబ్బంది పడుతున్నారు అతి త్వరలో పదరా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తామని తెలిపారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా రైతులకు ప్రజలకు విద్యుత్ అసౌకర్యం కలుగకుండా అధికారులతో చర్చించి సమస్యను అధిగమించడానికి కృషి చేస్తామని రైతులు ప్రజలు సమన్వయం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు విద్యుత్ అధికారులు ఎక్కడెక్కడ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ లైన్లు మొదలగు సమస్యలను గుర్తించి నా దృష్టికి తీసుకువస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్లి అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్లు, జేఎల్ఎంలు, లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్ లు , ఏఈ , నిరంతరం డ్యూటీలో ఉంటూ విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత విద్యుత్ అధికారులపై ఉందని కాబట్టి అలసత్వం వహించకుండా బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేశ విచ్ఛిన్నకర శక్తులను ఢిల్లీ ప్రజలు తరిమి కొట్టారు.

**- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేశ విచ్ఛిన్నకర శక్తులను ఢిల్లీ ప్రజలు తరిమి కొట్టారని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా శనివారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు, సందర్భంగా ఆచారి మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు ఢిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు, గత కొంతకాలంగా దేశ రాజధానిని పీడిస్తున్న రెండు పార్టీలను పక్కకు పెట్టి ఢిల్లీకి రక్షణగా నిలిచే బిజెపి పార్టీని గెలిపించారన్నారు. దేశ రాజధాని లోనే నివాసముండే సోనియాగాంధీ రాహుల్ గాంధీ మేనకా గాంధీ ముగ్గురు కూడా కనీసం మూడు సీట్లను గెలిపించుకోలేకపోయారని ఎద్దేవ చేశారు, ఢిల్లీ గాడిద గుడ్డు అని విమర్శించిన రేవంత్ రెడ్డికి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డు చేతిలో పెట్టారని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు కష్టపడి గల్లిలో బిజెపి ఢిల్లీలో బిజెపి నినాదాన్ని నిజం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండల రామచందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, కల్వకుర్తి మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, బిజెవైఎం మాయని రాజశేఖర్, సోషల్ మీడియా లక్ష్మీనరసింహ, శక్తి కేంద్రం ఇంచార్జీలు కుడుముల రాంరెడ్డి, కొల్లూరి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

# అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో ప్రారంభమైన మెగా సర్జికల్ క్యాంప్.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రెండవ మెగా సర్జికల్ క్యాంపును ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన ప్రజలు ఈ యొక్క సర్జికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. నల్లమల్ల ప్రాంతంలో పేద, తరగతి ప్రజలు వైద్య పరంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో రెండవసారి మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క క్యాంపును జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి వచ్చి ఈ యొక్క సర్జికల్ క్యాంపును పరిశీలించారు. రెండోసారి సర్జికల్ క్యాంపు నిర్వహిస్తున్న.స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణని మరియు వైద్య బృందాన్ని ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో , తారా సింగ్ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు అర్ యం ఓ డాక్టర్ ప్రదీప్, డాక్టర్ మహేష్, డాక్టర్ తేజస్విని , ఇతర డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ట్రెజరీ లతో, ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంటుందని, ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా సంఘాలతో ప్రతి మండలాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, మహిళలలు ఆర్థికంగా ఎదిగేందుకు పూర్తి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757